RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 52 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 27 నవంబర్ 2024

# డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం


## మున్సిపల్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష.. కీలక నిర్ణయాలకు ఆమోదం

- డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో
- విధానం అమలు చేస్తున్నట్లు చెప్పిన మంత్రి నారాయణ
- భవనాలు, లేఅవుట్ల అనుమతులను
- సులభతరం చేసినట్లు మంత్రి వెల్లడి
- ఐదు అంతస్తుల వరకూ నిర్మాణాలకు
- లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా అనుమతులు ఇచ్చే విధానం ప్రవేశపెట్టినట్లు వెల్లడి

అమరావతి, నవంబర్26 ఆంధ్ర ప్రగతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో సంస్కరణల అమలుపై అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షించిన సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సమీక్ష అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. అధికారులు ఏడు బృందాలుగా పది రాష్ట్రాల్లో పర్యటించి ఆయా చోట్ల పట్టణ ప్రణాళిక విభాగాల్లోని ఉత్తమ విధానాలను ఈ నివేదికలో పొందుపరిచారని చెప్పారు.

ఐదు అంతస్తుల వరకూ నిర్మాణాలకు లైసెన్సుడ్ సర్వేయర్ ద్వారా అనుమతులిచ్చే కొత్త విధానాన్ని మొదటి సారి ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల 95 శాతం మంది ప్రజలకు అనుమతుల కోసం పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల చుట్టూ తిరిగే బెడద తప్పుతుందన్నారు. భవనాలు, లేఅవుట్ల అనుమతులకు డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం అమలు చేయనున్నామని చెప్పారు. ఐదు అంతస్తుల భవనాలకు సంబంధించి సర్వేయర్‌లే స్వయంగా ప్లాన్ దరఖాస్తులను ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేసి రుసుము చెల్లించిన వెంటనే అనుమతులు వచ్చేలా ఏర్పాట్లు చేశామని,

మిగతా 2లో



# 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్'

**రూ.6 వేల కోట్ల బడ్జెట్‌తో కేంద్ర కేబినెట్ ఆమోదం**

- పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం
- స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్
- ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ
- ఆర్‌అండ్‌డీ లేబొరేటరీలకు ఎంతో ప్రయోజనకరం
- స్కాలర్ రీసెర్చ్, జర్నల్ ప్రచురణలకు అందరికీ యాక్సెస్
- లేబోరేటరీల మెరుగుదలకు తోడ్పాటు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే నూతన పథకానికి పచ్చజెండా ఊపింది.

2లో






## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

- ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు

2లో

# పర్యాటక వర్శిటీ ఏర్పాటు చేయండి

## కేంద్రమంత్రి షెకావత్ కు పవన్ వినతి

- గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై
- ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్
- గజేంద్రసింగ్ షెకావత్ అంటే తనకు
- ఎంతో గౌరవం ఉందన్న పవన్
- తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి
- సానుకూలంగా స్పందించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని
- ఏర్పాటు చేయాలని కోరామన్న పవన్

2లో





2లో

## వైఎస్ జగన్‌పై ఏసీబీకి ఫిర్యాదు

- ముడుపుల వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదు
- ఒప్పందాలపై విచారణ జరపాలని ఏసీబీకి ఫిర్యాదు చేసిన చక్రవర్తి
- జగన్ కు రూ. 1,750 కోట్ల లంచం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్న వైనం



## హైటెక్ సిటీ తరహాలో...

## అమరావతిలో డీప్ టెక్నాలజీ బిల్డింగ్

- నూతన ఐటీ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష
- డీప్ టెక్నాలజీ బిల్డింగ్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న సీఎం
- భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీదేనని వెల్లడి
- సమీక్షకు హాజరైన ఐటీ మంత్రి నారా లోకేశ్

4లో

## రఘురామ వ్యవహారంలో సీఐడీ మాజీ ఏఎస్పీ విజయపాల్ అరెస్ట్

- కస్టడీలో చిత్రహింసలు పెట్టినట్టు విజయపాల్ పై ఆరోపణలు
- ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ప్రకాశం జిల్లా ఎస్పీ
- విచారణకు హాజరైన విజయపాల్

2లో






## రాజ్యాంగ దుర్వినియోగం తగదు


- సమానత్వం రాజ్యాంగం అభిమతం
- ఇది అన్ని మతాలకు పవిత్ర గ్రంథం
- ఓటుతో జనమే బుద్ధి చెబుతారు
- విద్యార్థులకు రాజ్యాంగప్రతితో అవగాహన
- ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి
- సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవం

2లో

# పర్యాటక వర్శిటీ ఏర్పాటు చేయండి

## కేంద్రమంత్రి షెకావత్ కు పవన్ వినతి

న్యూఢిల్లీ,నవంబర్26 ఆంధ్ర ప్రగతి :
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని చెప్పారు. దిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతర మీడియాతో ఆయన మాట్లాడారు. 'మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదని మీడియా అడుగుతోంది. వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా. హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు. నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. గత ప్రభుత్వంలో బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత లేవు' అని పవన్ విమర్శించారు. అంతకుముందు కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్‌తో పవన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి కొన్ని అంశాలను షెకావత్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక వర్సిటీ వంటి 7 అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. వీటికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలకు సంబంధించిన పలు అంశాల తన దృష్టికి వచ్చినట్లు



చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్నారు.
భేటీ ముగిసిన అనంతరం పవన్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గజేంద్ర సింగ్ అంటే అపారమైన గౌరవం ఉందని, ఆయన జలశక్తి మంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు సహకరించారని అన్నారు. పర్యాటక రంగంలో 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని, ఆంధ్రప్రదేశ్‌కు 975 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, గండికోట ఇండియన్ గ్రాండ్ కేనియన్‌లా అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం పెట్టాలని కోరామని.. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు.. పెండింగ్ ప్రాజెక్టులు.. ఇతర అంశాలపై వారితో చర్చలు జరిపామన్నారు. బుధవారం ఉదయం పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పవన్ కళ్యాణ్ భేటీకానున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ రెండో సారి ఢిల్లీకి వచ్చారు. కొద్ది రోజుల కిందట ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రి అమిత్ షా (ఒపతిబి ÷ూఠజీర)తో సమావేశం అయ్యారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం కోసం ఆయనను అమిత్ షా పిలిచినట్లుగా సమాచారం. ఆ తర్వాత ఇప్పుడు మరోసారి ఢిల్లీకి వచ్చారు. కాగా రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఏపీని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని చెప్పారు. ఏటా పది శాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాల తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో



టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై సహచర మంత్రులు, అధికారులతో పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎకో టూరిజానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాం' అన్నారు.
'కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్‌లు ఏర్పాటు చేశారు. అలాంటి థీమ్ పార్క్‌లు మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్సిలీహిల్స్‌ల్లో అద్భుతమైన కొండ ప్రాంతాలున్నాయి. సినిమాల ద్వారా పర్యాటక ప్రాంతాలకు సులువుగా ప్రచారం కల్పించవచ్చు. ఒక సినిమాలో ఒక స్పాట్‌ను ప్రమోట్ చేస్తే అదే కరపత్రంగా మారుతుంది. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్లినపుడు ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీశైలానికి కాలినడకన వచ్చే భక్తుల ప్రస్తావన తెచ్చారు. వారికి గతంలో ఉండే సౌకర్యాలు ప్రస్తుతం తీసేశారని ఆయన చెప్పారు. సీఎంతో సమావేశం సందర్భంగా అటవీశాఖ అధికారులు మా దృష్టికి తెచ్చిన టూరిజం పోలీసింగ్ అంశం కూడా చర్చకు వచ్చింది. మన దగ్గర దేవాలయాలు అంటే పిక్నిక్ స్పాట్స్‌లా మారిపోయాయి. ఆలయాల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. ఆలయ ప్రాంగణాల్లో క్రమశిక్షణ, డ్రెస్‌కోడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలి. హెరిటేజ్ ప్రాంతాలను గత పాలకులు తమ స్వార్థానికి తవ్వేశారు. వాటిని గుర్తించి, కాపాడుకోవాలి. ముఖ్యంగా పర్యాటకుల భద్రత చాలా అవసరం' అని పవన్ అధికారులకు దిశానిర్దేశంచేశారు.

## డిసెంబర్ 31 నుంచి సింగిల్ విండో విధానం

(మొదటి పేజీ తరువాయి)



అయితే అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే సర్వేయర్ లైసెన్సు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెడతామన్నారు. రహదారుల విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు అదే ప్రాంతంలో అదనపు అంతస్తులు నిర్మించుకోవడానికి ఇకపై టీడీఆర్ బాండు అవసరం లేదన్నారు. స్థలం కోల్పోయినట్లు అధికారుల ధ్రువీకరణ ఆధారంగా అనుమతిస్తారని చెప్పారు. వీరు వేరొక చోట చేపట్టే అదనపు అంతస్తుల నిర్మాణానికి టీడీఆర్ బాండు తప్పనిసరి అని తెలిపారు. 500 చదరపు అడుగులు దాటిన నివాస భవనాలకూ సెల్లార్ పార్కింగ్ అనుమతి ఇవ్వాలన్న ప్రతిపాదనలకు సీఎం ఆమోదించారని చెప్పారు. 120 మీటర్ల కంటే ఎత్తయిన భవనాల సెట్ బ్యాక్ పరిమితిని 20 మీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు.
ఎత్తయిన భవనాల్లో పార్కింగ్ పోడియాన్ని 5 అంతస్తుల వరకూ అనుమతించామన్నారు. పది అంతస్తుల కంటే ఎత్తయిన భవనాల్లో రిక్రియేషన్ కోసం ఒక అంతస్తు ఉండేలా అనుమతులు ఇవ్వాలన్న ప్రతిపాదనలనూ సీఎం ఆమోదించారని మంత్రి తెలిపారు. ఇక నుంచి లేఅవుట్లలో 9 మీటర్ల వెడల్పు రోడ్లు వదిలేలా వెసులుబాటు కల్పించామని తెలిపారు.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

న్యూఢిల్లీ,నవంబర్26 ఆంధ్ర ప్రగతి :
ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్ లో పేర్కొన్నారు. డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

## వైఎస్ జగన్‌పై ఏసీబీకి ఫిర్యాదు

అమరావతి, నవంబర్26 ఆంధ్ర ప్రగతి : వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు చక్రవర్తి ఈ మేరకు మంగళవారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగన్‌కు రూ. 1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపించారు. సెకీతో అదానీ కంపెనీ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై విచారణ జరపాలని ఆయన కోరారు. జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చినట్లు అమెరికా విచారణలో తేలిందని వెల్లడించారు. ఒప్పందానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బేడ బుడగ జంగం సమస్య పరిష్కరించాలని నారా లోకేష్ ను కోరిన నాయకులు.!




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26: మంగళవారం విజయవాడ ఉండవల్లి నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ నందు నివసిస్తున్న బేడ బుడగ జంగం కులమునకు, ఆన్లైన్ నందు మా కులమును పొందపరచలేక పోవడం వలనే, విద్యా , సంక్షేమ, పింఛన్, పథకాలకు అన్యాయం జరుగుతూ ఉన్నది కనుక ప్రభుత్వం తక్షణమే వీటికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరడం జరిగినది. మరియు రాజీవ్ రంజాన్ మిశ్రా ఎస్సీ వర్గీకరణ కమిషన్, జిల్లాల వారీగా సర్వే నియమించిన కమిషన్ నందు కూడా మా బేడ బుడగ జంగం కులమును ఆ యొక్క కమిషన్ మా కులము కూడా పొందపరిచే విధంగా చేసి మాకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తాటికొండ బుగ్గ రాముడు తెలుపుతూ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వీటిపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ మీ జాతి సమస్య న్యాయం జరిగే విధంగా మా కూటమి ప్రభుత్వం ఉన్నదని తెలియజేశారు.

## రఘురామ వ్యవహారంలో సీఐడీ మాజీ ఏఎస్పీ విజయపాల్ అరెస్ట్

**కస్టడీలో చిత్రహింసలు పెట్టినట్టు విజయపాల్ పై ఆరోపణలు**

**ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ప్రకాశం జిల్లా ఎస్పీ**

**విచారణకు హాజరైన విజయపాల్**

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26:
ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు గత ప్రభుత్వ హయాంలో నరసాపురం ఎంపీగా ఉన్న సమయంలో... ఆయనను అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురిచేశారని సీఐడీ అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా, సీఐడీ మాజీ అడిషనల్ ఎస్పీ విజయపాల్ దీనికి సంబంధించి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇవాళ విజయపాల్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కాగా... సాయంత్రం వరకు సుదీర్ఘంగా విచారించిన పోలీసులు... ఆయనను అరెస్ట్ చేశారు! రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసుకు ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్నారు. విజయపాల్ నవంబరు 13న పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. కానీ ఆయన నుంచి పోలీసులు ఎలాంటి సమాచారం సేకరించలేకపోయారు. దాంతో ఇవాళ కూడా విచారించి, అరెస్ట్ చేశారు. విజయపాల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేయగా, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే విజయపాల్ స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించడంతో ఆయన అరెస్ట్ కు మార్గం సుగమమైనట్టు తెలుస్తోంది.

## రాజ్యాంగ దుర్వినియోగం తగదు

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26:
భారత రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని సీఎం చంద్రబాబు అన్నారు. 299 మంది విశిష్ఠ వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు.. పదకొండు మంది ఏపీ నుంచీ రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు. రాజ్యాంగ రచనలో పాల్గొన్న ఏపీ మేధావులకు నివాళు లర్పించాలని కోరారు. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, సవిత, ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల చీఫ్ సెక్రటరీలు, సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును మనం వేడుకగా జరుపుతున్నామని చెప్పారు.. కాగా, ఓటుతో రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నామని, ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు.

### సమానత్వం రాజ్యాంగం అభిమతం

మనం వినూత్న భావనతో ఆలోచించడం మానేశామని అన్నారు.. చాలా దశాబ్దాలుగా మనం ఆధారపడే వారుగానే ఆలోచించామన్నారు%ూ% రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ పట్టుదలతో రాజ్యాంగం రచించుకున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు . మన రాజ్యంగాన్ని చదివి భవిష్యత్తులో సవాళ్లను కూడా ఊహించి ప్రపంచ దేశాలు తమ రాజ్యాంగాన్ని రచించాయని ఆయన వెల్లడించారు. రాజ్యాంగ స్ఫూర్తితో సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని మనం నేర్చుకోవాలని ఏపీ సీఎం సూచించారు. అవకాశాల్లో సమానత్వాన్ని మనం కచ్చితంగా అనుసరించాలని కోరారు. .. ఎంత మంచి రాజ్యాంగం ఉన్నా అమలు చేసే వారు మంచి వారు కాకపోతే అది చెడుగా మారుతుందని. పేర్కొన్నారు.

### ఇక విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన

విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి, ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, . పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తామని మంత్రి నారా లోకేష్ చెప్పారు%ూ% ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 26 నవంబర్ 1949న వచ్చిందన్నారు.. రాజ్యాంగ రూపకర్తలను మనం స్మరించుకోవాలన్నారు.. ఈ సమావేశంలో హెూం సెక్రెటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరని, రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని కోరారు%ూ% పిల్లలకి పెద్దవాళ్ళకి కూడా రాజ్యాంగ ప్రతిని అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అభిప్రాయ పడ్డారు.

### పిల్లలే భవిష్యత్ వారదులు..

పిల్లలే భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమేనని అన్నారు.. సమాన పనికి సమాన వేతనం, మహిళల పట్ల ప్రత్యేకత చూస్తే తెలుస్తుందన్నారు. రాసే వారు ఎలా రాసినా%ూ% అమలు చేసే వారు సరిగా ఉండాలన్నారు.. సీఎస్ వీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ.. మనది అతిపెద్ద రచనా రాజ్యాంగం అని గుర్తుచేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, సమగ్ర పరిష్కారంగా పనిచేసేలా రాజ్యాంగ రచన జరగడం విశేషమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నడిపే విధానాలు ఇందులో ఉన్నాయన్నారు.. సున్నితమైన సునిశిత అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి అని వెల్లడించారు ..

## 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం

న్యూఢిల్లీ,నవంబర్26 ఆంధ్ర ప్రగతి :స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుందని, వినియోగం సులభంగా ఉంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్దిని పొందేలా చూస్తామని తెలిపారు. ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' విశేషాలు ఇవే..
వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ద్వారా రీసెర్చ్ స్కాలర్‌లకు వనరులు మెరుగుపడనున్నాయి. దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది. ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది.
వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం.. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేస్తారు. దీంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతారని అంచనాగా ఉంది. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 27 నవంబర్ 2024

# పాఠశాల నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. -బిటిఎఫ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
నంద్యాల జిల్లా, శిరివెళ్ళ మండలం, చెన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 2018- 2023 మధ్యకాలంలో పాఠశాలకు మంజూరైన పలు రకాల నిధులు నాడు పనిచేసిన అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగస్ బిల్లులు పెట్టడంతో పాటు, బిల్స్ టాంపరింగ్ చేసి 34,590/- (అక్షరాల ముప్పై నాలుగు వేల ఐదు వందల తొంబై రూపాయలు మాత్రమే) దుర్వినియోగం చేసినట్లు సమాచార హక్కు చట్టం 2005 ద్వారా వెలుగులోకి వచ్చినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పెర సతీష్ కుమార్ తెలిపారు.
బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ చెన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో నిధులు జరుగుచున్నాయని తెలుసుకొని సమాచారం కొరకు సహా చట్టం 2005, సెక్షన్ 6 (1) క్రింద 28.09.2023న దరఖాస్తు చేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పౌర సమాచార అధికారిగా ఉన్న శ్రీమతి విజయ విద్యావతి సమాచారం అధికంగా ఉన్నదని, పాఠశాలకు వచ్చి రికార్డు పరిశీలన చేసుకొని అవసరమగు సమాచారం పొందుకోవాలని 21.11.2023న లిఖితపూర్వకంగా కోరడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా 03.04.2024న చెన్నూరు పాఠశాలలో గల రికార్డులు పరిశీలంచి సమాచారం కోరగా, తనకు ఇవ్వడం జరిగిందని అందులో 34,590/-(అక్షరాల ముప్పై నాలుగు వేల ఐదు వందల తొంబై రూపాయలు మాత్రమే) నిధులు దుర్వినియోగం జరిగినట్లు స్పష్టమైనదని తెలిపారు.
నేడు శిరివెళ్ళ మండల విద్యాధికారి డి.టి. శంకర్ ప్రసాద్ గారిని కలిసి ఆధారాలతో పిర్యాదు చేయడం జరిగిందని, అంతేకాకుండా పిర్యాదుతో పాటు బిల్స్ జతపరిచిన వాటిపై విచారించి దుర్వినియోగం కాబడిన నిధులు రికవరీ చేయాలని, బాద్యులపై చర్యలకు సిఫారసు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. స్పందించిన మండల విద్యాధికారి డి.టి. శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ సదరు టీచర్ కు విషయం తెలియజేసి, పూర్వపు హెచ్.ఎం నుండి దుర్వినియోగం అయిన నిధులు రికవరి చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన వాజ్యం కొట్టివేత

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 26:
భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునః ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ డాక్టర్ కె.ఎ. పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని అన్నారు. పిటిషన్ ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.!

**-ముఖ్యఅతిథిగా వచ్చిన నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 26: నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ దగ్గర నయారా పెట్రోల్ బంకు పక్కన బందారు నాగరాజు , హరినాథ్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ , యువనేత ఫిరోజ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాల పట్టణంలో నాణ్యతతో కూడిన వస్తువులను అందజేయాలనే ఉద్దేశంతో మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేయడం చాలా సుఖ పరిణామమని వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెంది ఇలాంటి వ్యాపారాలు మరెన్నో చేయాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నారాయణ , చిన్నంశెట్టి శ్రీనివాసులు , కామిని మల్లికార్జున , మిడత మురళి, పల్లె వెంకటసుబ్బయ్య, భీమశంకర్ , మెగా నాగరాజు, కొమ్ము శ్రీహరి, బాలఅకాడమీ రవి, నూనెపల్లె మహేష్, అబుల్ సలాం , వేద సాయి, పసుపులేటి నవీన్, పసురుపాడు శివ శంకర్ గౌడ్, ఇసుక చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ సాధించిన నంద్యాల క్రీడాకారులు.

**12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు. -విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 26: గత ఆదివారం ప్రొద్దుటూరు లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ జీత్ కునే డో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు 12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ,నవీన్, జయచంద్ర లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి 350 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల కరాటే మాస్టర్ల ఉన్నత శిక్షణ వలన నంద్యాల క్రీడాకారులు ఏకంగా మొత్తం 39 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే క్రీడ విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతుందని, ఏకాగ్రత ,క్రమశిక్షణ, విజయకాంక్ష పెంచుతుందని,గెలుపు ఓటములను సానుకూల దృక్పథంతో స్వీకరించే తత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు కరాటే మాస్టర్ బాలకృష్ణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 71 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 26:
పాణ్యం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే భారత రాజ్యాంగం మాత్రం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. అందుకే నవంబర్ 26 ను భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాము. 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రజాసంఘాల నాయకులు పెరుగు శివకృష్ణ యాదవ్,వనం వెంకటాద్రి, బత్తిని ప్రతాప్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.వి.రామన్ గారు అధ్యాపకులు జాషువా, శ్రీనివాసులు, ఖాద్రి, రమేష్, మరియు విద్యార్థి నాయకులు రాజు, శ్రీరామ్, చైతన్య, విగ్నేష్, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి.

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన మంత్రి ఫరూక్.**

**-గత ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యానికి తూట్లు పొడిచింది మంత్రి ఫరూక్. -జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 26: రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నవభారత రాజ్యాంగ నిర్మాత డా" బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డా,, బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించిన తర్వాత రాష్ట్రంలో గానీ ప్రపంచంలో గానీ ప్రజలు విధంగా ఉండాలి, వారి హక్కులు ఏమిటి, వారి విధులు ఏమిటి ప్రతీ ఒక్కరికీ తెలియచేసే విధంగా మనల్ని మంచి మార్గంలో నడిపించే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించారని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. భారత రాజ్యాంగంలో అందరూ కలసి స్నేహితులుగా, అన్నదమ్ములు వలె మెలగాలని రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని . కులమతాలు లేకుండా వర్ణ, వర్గ విభేదాలు లేకుండా అందరం కలసి భారత దేశ స్వాతంత్ర్య ఫలాలని అందుకోవాలని ముఖ్యంగా అట్టడుగున వున్నటువంటి అణగారిన వర్గాలను బయటకు తీసుకురావాలని ఒక మంచి ప్రయత్నంతో రాజ్యాంగాన్ని పొందుపరిచారని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల మండల అధ్యక్షులు మునగాల విశ్వనాథరెడ్డి , నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, బ్యాంకు తిమ్మయ్య , రామచంద్రుడు, సురేంద్ర రెడ్డి, స్వామి నాయక్, భాస్కర్, ఖజా, బ్లడ్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# కామిత ఫలాలనిచ్చే మాసం కార్తీకమాసం.



ఆంధ్ర ప్రగతి ప్యాపిలి నవంబర్ 26:
ఇహపర సౌఖ్యాలు ప్రసాదించి, చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు అనుకూల మైన మాసం కార్తీక మాసం అని, ప్రముఖ ధార్మిక ప్రవచకులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల భాగంగా మొదటి రోజు కార్తీక మాస విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమానికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మన ఆచారాలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, యం. రామాంజనేయులు, రంగనాథ్, కె. లక్ష్మీ రంగయ్య శెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చెంచుగూడెంలకు విద్యుత్ వెలుగులకు రూ. కోటి మంజూరు.



**-నీటిముంపు భాదిత చెంచు గూడెంల 44 ఏళ్ల చీకటిని తరిమెందుకు నిధులు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల జిల్లా నవంబర్ 26:**
నంద్యాల జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్లు దూరం, కృష్ణానది ఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూర మృగాలు, విషసర్పాల మధ్య కనీసవసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డలు చెంచులకు తానున్నానని భరోసా ఇస్తూ కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప చెంచుగూడెంలకు తారురోడ్డు నిర్మాణం కోసం రూ. 4.40 కోట్లు, అడవిలో 7.10 కిలోమీటర్లు దూరం తారురోడ్డు, వాటి వెంట విద్యుత్ స్థంబాలు, వీధిదీపాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మరో అడుగు ముందుకేసి ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు చెంచుగూడెంలలో విద్యుత్ సరఫరా, గిరిజనుల ఇళ్లకు కరెంట్ కనెక్షన్, గూడెంలలో అంతర్గత వీధిదీపాల ఏర్పాటుకు మరో కోటి రూపాయలు ఎంపీ శబరి మంజూరు చేయించినట్లు తెలిపారు. కరెంటు లోఓల్టేజి సమస్య పరిష్కారం కోసం మండల కేంద్రమైన కొత్తపల్లిలో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, శివపురం గ్రామంలో 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, మంజూరు చేయించినట్లు ఆమె తెలిపారు. ఈ కోటి రూపాయల విద్యుత్ సరఫరా మంజూరు వల్ల సిద్దేశ్వరం చెంచుగూడెంలో 40 కుటుంబాలు, బలపాలతిప్ప గూడెంలో 30 కుటుంబాలు, జానాలగూడెంలో 60 కుటుంబాలు, మొత్తం 130 చెంచుకుటుంబాల ఇళ్ల కరెంటు సరఫరాకు రూ కోటి రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించామని ఎంపీ శబరి తెలిపారు.

# స్టార్ సొసైటీ ఆధ్వర్యములో 75వ భారత ఘనంగారాజ్యాంగ దినోత్సవం.

**-డా. బి ఆర్. అంబేత్కర్ చిత్రపటానికి పూలమాల తో ఘనంగా నివాళులు.**

**-ఏపీ రాష్ట్ర బాలల హక్కుల ఫార్మార్ సభ్యురాలు, వై రాజేశ్వరమ్మ.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
నంద్యాల పట్టణం నందమూరి నగర్ స్టార్ సొసైటీ ఎన్ఎస్సి బి ఏ వి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఆమె ఈ సందర్భముగా వై రాజేశ్వరమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ కర్త 395 ఆర్టికల్స్, 8షెడ్యూల్స్, 22 భాగాలతో, ఏర్పాటైనా భారత రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, ప్రస్తుతం భారత రాజ్యాంగం లో 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయి, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డా. బి. ఆర్ అంబేద్కర్ ని స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ కార్యదర్శి జి. సుబ్బారాయుడు, పి.లక్ష్మీదేవి, ఎన్.నాగలక్ష్మి, రాజు, సంపత్ కుమార్ సిబ్బంది మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తీక మాస వనభోజన కార్యక్రమం.!

## -శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం.

**-ముఖ్యఅతిథులుగా ఏపీ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ న్యాయవాది, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ టి.తులసిరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
స్థానిక నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ డివిజన్ పంచాయతీ ఆఫీసర్ ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, విజయలక్ష్మి మరియు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులచే కార్తీక మాస పూజలు, శివపార్వతులకు అభిషేకం, ఉసిరి చెట్టు పూజ, ధన్వంతరి పూజ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా నాదస్వరం, డోలు, సన్నాయి బృందం వారిచే కార్యక్రమం మరియు సభలో ఆశీనులైన వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించడం జరిగినది. ఈ కార్తిక వన భోజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ న్యాయవాది,ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ టి.తులసిరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రముఖ న్యాయవాది,టిడిపి రాష్ట్ర సెక్రెటరీ వెదుర్ల రామచంద్రరావు, టూ టౌన్ సిఐ ఇస్మాయిల్, ఆలయ చైర్మన్ ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు, గుంతనాల నాగలక్ష్మమ్మ, నాగేశ్వరరావు సర్పంచ్, టిడిపి విశ్వనగర్ 17వ వార్డు ఇంచార్జ్ యం.రామద్దయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు మనీయర్ ఖలీల్, వైసిపి విశ్వనగర్ 17వ వార్డు కౌన్సిలర్ యం.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొని ప్రారంభించడం జరిగింది.శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజనం సందర్భంగా మంత్రి ఫారుక్ మాట్లాడుతూ ఈరోజు నంద్యాలలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్తిక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా



సంతోషంగా ఉందని, నాయి బ్రాహ్మణలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రతి సంవత్సరం ఇలాగే కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం స్టేట్ బ్యాంక్ కాలనీ నంద్యాలలో వెలసిన దేవస్థానానికి తన వంతు సహాయంగా ముందుగా దేవస్థానానికి కావలసిన రస్తా తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ శ్రీత్యాగరాజ స్వామి దేవస్థానానికి కావలసిన రాస్తా, తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని భరోసానివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన నాయి బ్రాహ్మణ బంధుమిత్రులకు, భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన విశిష్ట అతిథులందరిని శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడమే కాకుండా అక్కడికి విచ్చేసిన నాయి బ్రాహ్మణల కుటుంబాల పిల్లలు చదువులలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన చిన్నారులందరికీ ఘనంగా సన్మానం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు యం.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ చిందుకూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం సుబ్బరాయుడు, ట్రెజరర్, యం.రామ మద్దయ్య, సెక్రటరీ కానాల శేఖర్, దేవస్థాన అభివృద్ధి కమిటీ సోమన్న, జానకిరామ్, వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం, ఏ.ఈ.మద్దిలేటి సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ట్రెజరర్ నాగపుల్లయ్య, పరదేశి సుబ్బయ్య జర్నలిస్ట్, ఎం.నాగరాజు నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నూనెపల్లె వారు, జిల్లెళ్ల రామ్ పుల్లయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు విశ్వనగర్, ఆత్మకూరు రామకృష్ణ తదితర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలుకు హైకోర్టు బెంచ్ ప్రకటించినందుకు ధన్యవాదములు తెలిపిన న్యాయవాదులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖద్వారమైన కర్నూలుకు హైకోర్టు బెంచి గురించి ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మరియు నంద్యాల శాసనసభ్యులు ఎన్.ఎం.డి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన నంద్యాల తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగ హక్కుల ప్రకారం నడుచుకోవాలని రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ న్యాయవాదుల పోరాట విజ్ఞప్తుల మేరకు హైకోర్టు బెంచి ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నంద్యాల న్యాయవాదులు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ను శాలువాతో సన్మానించి స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు, %ం.అ%.ఖలీల్, శీలం రాజేశ్వర్ రెడ్డి, భూమా వెంకట్ రెడ్డి, డి ప్రతాపరెడ్డి, పుసులూరు ప్రసాద్ రెడ్డి, యాగంటి పల్లె మధు యాదవ్, ఫ్రీల్యాండ్స్ జర్నలిస్టు మరియు అడ్వకేట్ బాలస్వామి, సాయిబాబా నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు అడ్వకేట్ సాయిరాం, అడ్వకేట్ బాపనపల్లి నరేందర్ రెడ్డి , రామచంద్రుడు ,డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగం కీలకపాత్ర.

**-కలెక్టరేట్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు. -జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 26:
1949 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డీఎస్ఓ వెంకట్రాముడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, సిపిఓ వేణుగోపాల్ ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగం ఏర్పాటైనప్పటికీ 1950



జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ప్రజల హక్కుల రక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని... రాజ్యాంగంలోని మార్గదర్శకాల మేరకే పనులు చేయాల్సి ఉంటుందన్నారు. రాజ్యాంగ బద్ధంగానే అసెంబ్లీ, పార్లమెంట్లలో నూతన విధానాలను ప్రవేశపెట్టి ఆమేరకే అమలు చేయడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం ముందు ఏ విజన్ తో అయితే రాజ్యాంగంలో విధివిధానాలు ప్రవేశపెట్టారో ఆమేరకే కొనసాగిస్తూ అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగంలో ఏ చిన్న అంశాన్ని చేర్చాలన్న పెద్ద ఎత్తున మేధావులతో చర్చలు నిర్వహించి పొందుపరిచారన్నారు. రాజ్యాంగ నిర్మాణ విజన్ కోసం స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో పోరాటాలు చేశారన్న విషయాన్ని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అమలుపరిచే విధానాలు, కోర్టు ఉత్తర్వులు కూడా రాజ్యాంగాన్ని అనుసరించే అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను అధికారులు, సిబ్బందిచే చేయించారు.



# జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఈ విధంగా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక ,సామ్యవాద ,లౌకిక, ప్రజాస్వామ్య ,గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావప్రకటన విశ్వాసం ఆరాధనల స్వతంత్రాన్ని అంతస్తులోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి అందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను సందర్శిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ బలగల డిఎస్పి శ్రీనివాసులు తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ నాగభూషణం ఆర్ఎస్ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.!

**-ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
భారతదేశ రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి కాబడిన సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో స్థానిక బొమ్మల సత్రం సర్కిల్ నందు ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా, వైసిపి నాయకుడు రామలింగారెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,సమ్మద్ ,మాజీ కౌన్సిలర్స్ అనిల్ అమృతరాజ్, జాకీర్ హుస్సేన్ వైసీపీ నాయకులు కారు రవికుమార్, శ్రీరాములు, కాసిం, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ రవి, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా మాట్లాడుతూ... ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా



గుర్తింపబడిన భారతదేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి, ఆ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గొప్ప స్ఫూర్తి నిచ్చే మాటలను ప్రతి ఒక్కరు గ్రహించి దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో విభిన్న మతాలు, జాతులు భాషలు ఉన్నాయని అందరినీ అన్ని వర్గాల వారిని సమానంగా ఉంచేందుకు రాజ్యాంగాన్ని రూపొందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యా అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మహానేత డాక్టర్ అంబేద్కర్ పేదరికంలో ఉన్నను ఎంతో కష్టపడి అత్యున్నత చదువులను చదివి ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలను గడిచారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలో ఉన్నతమైనదిగా





గుర్తింపబడిందని అందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరించి జీవించాలని కోరారు. కుల మతాలు విభిన్న జాతులు, విభిన్న భాషలు, భిన్నభావాలు కలిగిన భారత దేశంలో ప్రజలందరినీ ఏక తాటిపై తీసుకువచ్చి అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి భారతదేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# హైటెక్ సిటీ తరహాలో... అమరావతిలో డీప్ టెక్నాలజీ బిల్డింగ్

అమరావతి, నవంబర్26 ఆంధ్ర ప్రగతి :
హైదరాబాద్ నగరానికి హైటెక్ సిటీ ఎలా వన్నె తెచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే, ఏపీ రాజధాని అమరావతిలోనూ హైటెక్ సిటీ తరహాలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ బిల్డింగ్ నిర్మించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ నూతన ఐటీ పాలసీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీప్ టెక్నాలజీ బిల్డింగ్ అంశం



ప్రస్తావనకు వచ్చింది. గతంలో హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు హైటెక్ సిటీ తీసుకువచ్చామని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని, డీప్ టెక్నాలజీతో కలిగే అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ దిశగా అమరావతిలో డీప్ టెక్నాలజీ భవనం నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, ఈ సమీక్ష సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.